సాక్షి

# సామాజిక భద్రత పథకాలతో భరోసా



సదస్సులో మాట్లాడుతున్న చిన్మయ్‌కుమార్

బొమ్మలరామారం : కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా ఖాతాదారులకు అందించే సామాజిక భద్రత పథకాలు వారి కుటుంబాలకు భరోసాగా నిలుస్తాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ చిన్మయ్‌కుమార్ తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారం, కెనరా బ్యాంక్ సౌజన్యంతో జిల్లా లీడ్ బ్యాంక్, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫరెన్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, జన సురక్ష, బీమా పథకాలపై మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆర్థిక క్రమశిక్షణతో క్రెడిట్ స్కోర్ పెంచుకొని బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఐ జనరల్ మేనేజర్ సుప్రభాత్, ఏజీఎం లక్ష్మీ శ్రావ్య, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జనరల్ మేనేజర్ కృష్ణ శర్మ, ఎస్‌బీఐ ఏజీఎం సతీష్, టీజీబీ ఆర్‌ఎం ఆశలత, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివరామకృష్ణ, ఎస్సీ,ఎస్టీ సీఎఫ్ఎల్ పీడీ అంజనేయులు, అడిషనల్ డీఆర్‌డీఓ జంగారెడ్డి, డీపీఎం ప్రభాకర్, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, ఏపీఎం రమణ పాల్గొన్నారు.